## ఎరువుల దుకాణాల తనిఖీలు



ఆమనగల్లులోని సూర్య అగ్రిషాప్‌లో రికార్డులను తనిఖీ చేస్తున్న గీతారెడ్డి

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** ఆమనగల్లు పట్టణంలోని పలు ఫర్టిలైజర్స్ ఎరువుల ఆధీకృత డీలర్ల దుకాణాలను గురువారం జిల్లా వ్యవసాయాధి కారిణి గీతారెడ్డి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారితో కలిసి జిల్లా అధికారి గీతారెడ్డి వాసవి, సూర్య అగ్రిషాప్, శ్రీ మహేంద్ర, తిరుమల ఫర్టిలైజర్స్, నాగార్జున అగ్రో కెమికల్స్ దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులు, విత్తనాల అమ్మకం తీరుపై రికార్డులను పరిశీలించారు. ఈ పాస్ ద్వార కొనుగోలు, అమ్మ కాలు జరపాలని, ఎప్పటికప్పుడూ రికార్డులు సిద్దంగా ఉంచాలని సూచించారు. స్టాక్ రిజస్టర్ ఎప్ప టికప్పుడూ అనుగుణంగా ఉంచాలన్నారు. క్రయవిక్రయాలను తప్పకుండా ఈపాస్ ఆధారంగా జరపాలని సూచించారు. డీలర్లు సురేష్, జంగయ్య, భరత్, రవి, శివకుమార్ ఉన్నారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## ఓటరు నమోదును పకడ్బందీగా నిర్వహించాలి : తహసీల్దార్



బీఎల్‌వోలకు సూచనలిస్తున్న తహసీల్దార్

**బంట్వారం, జనవరి 18 (ప్రభాతవార్త) :** ఈ నెల 20, 21న ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం నిర్వ హించడం జరుగుతుందని, దీన్ని పకడ్బందిగా చేపట్టాలని తహసీల్దార్ ప్రవీన్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు, బీఎల్‌ఓ సూపర్‌వైజర్‌లకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాల్లో 18 యేండ్లు నిండిన ప్రతి యువతి, యువకులకు ఓటరు నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. సంబందిత బీఎల్‌వోలు ప్రతి ఇంటికి వెళ్ళి పేర్లు నమోదు చేయాలని చేయాలని తెలియజేశారు. ఓటరు నమోదులో నిర్లక్ష్యం వహిస్తే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# రవాణ శాఖలో సమూల మార్పులు

**రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**రామోజీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం**

**ఇబ్రహీంపట్నం, మన్నెగూడలో ప్రాంతీయ రవాణ కార్యాలయం ప్రారంభం**



ప్రాంతీయ రవాణ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్, చిత్రంలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, రామోజీ ఫౌండేష్ ఎండి విజయేశ్వరి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితారెడ్డి

**ఇబ్రహీంపట్నం, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేలా రవాణ శాఖలో ప్రక్షాళన చేపట్టి సమూల మూర్పులు చేయనున్నట్లు రాష్ట్ర రవాణ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మన్నెగూడలో రామోజీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.2.15 కోట్లతో నిర్మించిన ప్రాంతీయ రవాణ శాఖ కార్యాలయాన్ని గురువారం మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్షలకు అనుగూణంగా సంస్థ ద్వారా సేవలు అందించాలని ప్రభుత్వం దృఢ సంకల్పంతో ముందుకెళ్తోందన్నారు. కాలానుగూణంగా జనాభా పెరుగుతున్న తరుణంలో వాహనాల సంఖ్య కూడ అదేవిధంగా పెరుగుతుందన్నారు. 2014లో 71 లక్షల వాహనాలు ఉండగా ప్రస్తుతం 1.60 కోట్ల వాహనాలు దాటాయన్నారు. పెరుగుతున్న వాహనాలకు అనుగూణంగానే రోడ్డు భద్రత అంశాన్ని కూడ ప్రతి ఒక్కరు అంతర్భాగంగా మలుచుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. గత సంవత్సరం 22వేల రోడ్డు ప్రమాదాలు జరిగితే 3వేల మంది ప్రాణాలు కోల్పోవడం ఎంతో బాధాకరమన్నారు. రవాణ ఎంత అవసరమో.. భద్రత కూడా అంతే అవసరమని ప్రజలకు సూచించారు. ఇప్పటికే కంప్యూటరీకరణ ద్వారా 59 రకాల సేవలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని, రవాణ శాఖ ద్వారా ప్రతి పౌరుడికి డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్ ఇతారత్ర రూపాల్లో మెరుగైన సేవలందించేలా కా



ఇబ్రహీంపట్నం రవాణ శాఖ అధికారి రఘునందన్ గౌడ్‌ను కూర్చిలో కూర్చో బెట్టి శుభాకాంక్షలు తెలుపుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్, తదితరులు

ర్యాచరణ రూపొందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత ఆర్టీసి బస్సు ప్రయాణం అందుబాటులోకి తీసుకవచ్చామని, ఈ పథకం అమల్లోకి వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు 9 కోట్ల జిరో వాల్యూ టికేట్లు జారీ చేసినట్లు చెప్పారు. సంక్రాంతికి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఇదే తరహాలోనే సమ్మక్క, సారక్క జాతరకు, అనేక పుణ్యక్షేత్రాల సందర్శణకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందుబాటులో ఉంటుందని ప్రజలకు వివరించారు. ఈ విషయంపై కొందరు రాజకీయంగా గిట్టని వారు కుట్రచేస్తున్నారని అన్నారు. ఆటో రీక్ష నడిపేవారికి ప్రభుత్వం సానుకూల దృక్పథంతో ఉందని, వారి సమస్యలపై చర్చించి పరిష్కరించేందుకు ఆటో యూనియన్ ప్రతినిధులతో సమావేశం కానున్నట్లు మంత్రి తెలిపారు. తమ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు అన్ని పథకాల్లో ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండే విదంగా రామోజీ ఫౌండేషన్ సహకారంతో నూతనంగా ప్రాంతీయ రవాణ కార్యాలయం ప్రారంభించుకోవడం సంతోషకరమన్నారు. ప్రజల అవసరాల కోసం, ప్రజా శ్రేయస్సు కోసం కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం పాటు పడుతుందన్నారు. రాబోయే రోజుల్లో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుకు తీసుకెళ్తామన్నారు. కార్యక్రమంలో రామోజీ ఫౌండేషన్ చైర్మెన్ చెరుకూరి విజయేశ్వరి, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ అనితా రెడ్డి, జిల్లా కలెక్టర్ శశాంక, ఎమ్మెల్సీ ఎగ్గె మల్లేశం, బోగారపు దయానంద్, రవాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీనివాస్ రాజ్, రవాణ శాఖ కమిషనర్ జ్యోతి బుద్ధ ప్రకాశ్, జిల్లా రవాణ శాఖ అధికారి ప్రవీణ్ వావు, స్థానిక రవాణ శాఖ అధికారి రఘునందన్ గౌడ్, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రాంరెడ్డి, వైస్ చైర్‌పర్సన్ హరిత ధన్ రాజ్‌గౌడ్, ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గచ్చిబౌలి ట్రాఫిక్ డిసిపి డివి.శ్రీనివాస్‌రావు

## ఆటో,క్యాబ్ డ్రైవర్లు యూనిఫాం దరించాలి

**గచ్చిబౌలి ట్రాఫిక్ డిసిపి శ్రీనివాస్‌రావు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 18 ప్రభాతవార్త :** ఆటో,క్యాబ్ డ్రైవర్లు తప్పని సరిగా యూనిఫాంను దరించాలని గచ్చిబౌలి ట్రాఫిక్ డిసిపి డివి.శ్రీనివాస్‌రావు సూచించారు. గురువారం, ఐపీఎస్, ఏడీసీపీ శ్రీనివాస్‌రెడ్డి, ఏడీసీపీ వేణుగోపాల్‌రెడ్డిల నేతృత్వంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ పరిధిలో రోజురోజుకి పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని కొన్ని నిబంధనలను ఆమలు చేయడం జరుగుతుందన్నారు. అన్ని భారీ గూడ్స్, నెమ్మదిగా కదిలే వాహనాలు ఫ్లైఓవర్లపై నిషేధించడమైందన్నారు. నిషేధిత సమయాల్లో ఏవైనా భారీ వాహనాలు తిరుగుతున్నట్లుయితే ఎంవీ యాక్ట్ చట్టంలోని సంబంధిత సెక్షన్ల ప్రకారం మొదటి సారి జరిమానా విధించబడుతుందన్నారు. రెండవసారి దొరికినచో వాహనాలు సీజ్ చేసి ఆర్‌టీఏకి అప్పగించబడుతుందని వివరించారు. సైబరాబాద్ పరిధిలో వాహనాలు నడిపే ఆటో డ్రైవర్లు, క్యాబ్ డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు యూనిఫాంను ధరించాలని తెలిపారు. స్కూల్, కళాశాల విద్యార్థులు, ఆటో డ్రైవర్లు, ట్రాన్స్ పోర్టు వెహికల్ డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. రాంగ్‌రూట్‌లలో వాహనాలు నడిపి యాక్సిడెంట్ చేస్తే సెక్షన్ 304 ఐపీసీ ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఫూట్‌ప్లాత్‌ని ఆక్రమించిన వ్యాపారుల మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలి

**డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో దామోదర్**



సమావేశంలో మాట్లాడుతున్న డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో దామోదర్

**చేవెళ్ల, జనవరి 18 ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలని డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్‌వో దామోదర్ పేర్కొన్నారు. చేవెళ్లలోని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో కార్యాలయంలో గురువారం డివిజన్‌స్థాయి ఆరోగ్య వైద్య సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవాలు జరిగేలా చూడాలన్నారు. సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గర్భిణీ స్త్రీల నమోదు, బాలింతలు సంరక్షణ, పర్యవేక్షణ శిశుపోషణ టీకాల నిర్వహణ ఫిర్యాదులు వస్తే ఇంటింటి సర్వే నిర్వహించాలన్నారు. దగ్గు, జలుబు, జ్వరం, తలనొప్పి వంటి లక్షణాలు కనిపిస్తే కరోనా టెస్ట్ చేయాలన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి రోగులకు సరైన వైద్యం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు సంతోష, గోపాల్, సుదర్శన్, బలరాం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌ఎంపీ డాక్టర్లు పరిధికి మించి చికిత్సలు చేయెద్దు

**డిప్యూటీ డీఎంహెచ్‌వో జయలక్ష్మి**



ఆసుపత్రులను సీజ్ చేస్తున్న జయలక్ష్మి

**కొత్తూర్, జనవరి 18, ప్రభాతవార్త :** ఆర్.ఎం.పీ దవఖానల నిర్వాహకపై డిప్యూటీ డీఎం హెచ్‌వో జయలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. కొత్తూర్ పురపాలికలో గురువారం ఆర్‌ఎంపీ డాక్టర్‌లు నిర్వహిస్తున్న ఫస్ట్ ఎయిడ్ ఆసుపత్రులపై వారు చేసే వైద్యంపై తనిఖీలు నిర్వహించారు. ఈసందర్బంగా ఆమె మాట్లాడుతూ.... ఆర్‌ఎంపీ డాక్టర్లు తమ పరిధికి మించి చికిత్సలు చేస్తున్నారని దీంతో పేషంట్ల ప్రాణాలు పోయే అవకాశాలు ఉంటాయి. గత రెండు రోజుల ముందు ఒక ఆర్‌ఎంపీ డాక్టర్ తన నిర్లక్ష్యం వల్ల ఒకరి ప్రాణా లు పోయిన సంగతి తెలిసింది. దీంతో పై అధికారుల సూచన మేరకు తనిఖీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఇటు తనిఖీలో పెంజర్ల రోడ్డులో సాయిబాబా ఆసుపత్రిలో మెడికల్ లైసెన్స్ లేకుండా ఎక్స్పైర్ డేట్ అయిపోయిన మెడిసిన్లు వాడుతూ చిన్న పిల్లలకు సెలూన్ ఎక్కిస్తూ ఆర్.ఎం.పి డాక్టర్ మహేందర్ పట్టుబడ్డాడు. అదేవిధంగా దర్గా రోడ్డు ఫస్ట్ ఎయిడ్ దవాఖాన డాక్టర్ జహంగీర్ గత నాలుగు సంవత్సరాల క్రితం ఎక్స్పైరీ డేట్ అయిపోయిన లైసెన్స్‌తో మెడికల్ షాప్ నిర్వహిస్తున్నాడని అందులో కూడా కొన్ని ఎక్స్పైరీ మెడిసిన్ దొరికాయని తెలిపారు. ఈ ఆసుపత్రులను సీజ్ చేయడం జరిగిందన్నారు. అక్రమంగా మెడిసిన్లు అమ్మిన తన స్థోమత మించి వైద్య చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈకార్యక్రమంలో డాక్టర్ హరికిషన్, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ సీహెచ్‌వో సూపర్‌వైజర్ రవికుమార్, హెచ్‌ఈ శ్రీనివాస్, మిషన్ హరినాథ్, ఏఎన్ఎం, ఆశర్కర్లు పాల్గొన్నారు.



హకీంపేట్ ఆర్టీసి డిపోకు చెందిన మురారి రాంమోహన్‌కు అవార్డు రావటంతో అభినందించి సన్మానించి తెలంగాణ రాష్ట్ర ఆర్టీసి ఎండి సజ్జనార్ తదితరులు

## నృత్య శిరోమణి అవార్డు గ్రహీతను సన్మానించిన ఆర్టీసి ఎండి సజ్జనార్

**శామీర్‌పేట, జనవరి 18, ప్రభాతవార్త**

హకీంపేట్ ఆర్టీసి డిపోలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న మురారి రాంమోహన్‌కు నృత్య శిరోమణి అవార్డు రావటంతో ఆర్టీసి ఎండి సజ్జనార్ ఆర్టీసి కార్యాలయంకు పిలిపించి అభినందించి ఘనంగ సన్మానించారు. గురువారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని హకీంపేట్ ఆర్టీసి డిపోలో పనిచేస్తున్న సీనియర్ అసిస్టెంట్ మురారి రాంమోహన్‌ను బస్సులో పిలిపించి ఎండి సజ్జనార్ సన్మానించారు. ఈ నెల 12వ తేదీన నగరంలోని త్యాగరాయగానసభలో మహతి థియేటర్స్ వారి ఆధ్వర్యంలో సహ స్రావదాని డాక్టర్ మాడుగుల నాగఫణి శర్మ చేతుల మీదుగా మురారి రాంమోహన్ నృత్య శిరోమణి అవార్డును అందుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ విషయం తెలుసుకున్న ఆర్టీసి ఎండి సజ్జనార్ దృష్టికి వెళ్లటంతో ఆయన స్పందించి ఆర్టీసి ఎండి కార్యాలయంకు ఆయనను పిలిపించి సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఎక్జిక్యూటివ్ డైరక్టర్ కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



టెలికాన్ఫరెన్సులో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి

**వికారాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా స్థాయి అధికారులతో టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే గణతంత్ర దినోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు చేపట్టాలని, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై శకటాలు, స్టాల్స్ ం ఏర్పాటు చేయాలన్నారు. వివిధ శాఖల ద్వారా లబ్ధిదారులకు అందించే అసెట్స్ పంపిణీతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు సంబంధిత అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమానికి ప్రోటోకాల్ ప్రకారంగా అందరినీ ఆహ్వానించాలని సూచించారు. ఉత్తమ సేవలందించిన అధికారులు, ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందజేసేందుకు జాబితాను అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, వికారాబాద్ ఆర్డీవో విజయకుమారి పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**కలెక్టరేట్ వద్ద ఏర్పాట్లు సిద్ధం చేయాలి : జిల్లా కలెక్టర్ గౌతమ్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జనవరి 18, ప్రభాతవార్త**

ఈ నెల 26వ తేదీన గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగ నిర్వహించాలని, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు సమన్వయంతో ఉండి వేడుకలను విజయవంతంగ నిర్వహించాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ సూచించారు. గురువారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వాహణపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగ కలెక్టర్ గౌతమ్ మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ వేడుకల కోసం కలెక్టరేట్ వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలు జాతీయ భావం ఉండేలా ఘనంగ నిర్వహించాలన్నారు. అధికారులు అందరు సమన్వయంతో ఉండి వేడుకలకు ఏర్పాట్లు చేయాలన్నారు. దీంతో పాటు జాతీయ పతాక ఆవిష్కరణ, పోలీసు గౌరవవందనం కార్యక్రమాలను పోలీస్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టాలని అన్నారు. అదే విధంగ కలెక్టరేట్ ఆవరణ ప్రాంగణంలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్యం నిర్వాహణ, విషయాలపై సంబంధిత మున్సిపల్ కమిషనర్‌కు అవసరమైన సూచనలు చేశారు. జిల్లా ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో వేదికను అందంగ పుష్పాలంకరణతో అందంగ ఉండేలా సిద్ధం చేయాలని ఉద్యానశాఖ అధికారిని ఆదేశించారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, ముఖ్య అథితులకు గణతంత్ర దినోత్సవ ఆహ్వాన పత్రాలను అందజేయాలని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలను అందించే కార్యక్రమాలను రెవెన్యూ శాఖ పర్యవేక్షించాలన్నారు. జిల్లా ప్రగతిపై రూపొందించే కాపీ ఏర్పాట్లను సిపిఓ ఆధ్వర్యంలో తయారు చేయాలని కలెక్టర్ గౌతమ్ సూచించారు. జాతీయ భావం ఉట్టిపడేలా సాంస్కృతిక కార్యక్రమాల



మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశమందిరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్ల కోసం జిల్లా అధికారులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ గౌతమ్, పాల్గొన్న జిల్లా అధికారులు

నిర్వాహణ బాధ్యతలను విద్యాశాఖ అధికారులు చేపట్టాలన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బందితో పాటు అవసరమైన ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మందులతో వైద్యశిబిరం ఏర్పాటు చేయాలన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండ ఆటంకం లేకుండ విద్యుత్‌శాఖ అధికారులు ఏర్పాట్లు చేయాలన్నారు. వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండ చూడాలన్నారు. అధికారులు అందరి సహకారంతో అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి హరిప్రియ, ఆర్డీఓలు రాజేశ్‌కుమార్, శ్యామ్‌ప్రకాశ్, కలెక్టరేట్ ఎఒ రామోహన్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా సవరణ పకడ్బంధీగా జరిగేలా చూడాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్ వివిధ పార్టీల ప్రతినిధులకు సూచన**



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.శశాంక

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, జనవరి 18 ప్రభాతవార్త :** ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా జరిగేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలో సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సవరణ కార్యక్రమంపై జిల్లా కలెక్టర్ కె.శశాంక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ...స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఈ నెల 6న ఓటరు డ్రాఫ్ట్ జాబితా ప్రచురితమైందని, క్లైమ్స్ అభ్యంతరాలకు ఈ నెల 22 వరకు అవకాశముందని తెలిపారు. డూప్లికేట్, చనిపోయిన వారి పేర్లు తొలిగించాలని, అర్హులను ఓటరు జాబితాలో నమోదు చేయించుకోవాలని, అదేవిధంగా షిఫ్ట్ అయిన వారు మార్పులు, చేర్పులకు ఫారం 6 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని సూచించారు. ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు సమన్వయంతో పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. ముఖ్యంగా 1450 పైచిలుకు ఓటర్లు కలిగిన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదించడం జరుగుతుందన్నారు. నియోజకవర్గం వారీగా ప్రతివారం పొలిటికల్ పార్టీల సమావేశాలు నిర్వహించి అన్ని విషయాలను తెలియజేస్తున్నామన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకునే విధంగా స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించేలా రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమసింగ్, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఎన్నికల విభాగం అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల వివరాలు నమోదు చేయాలి

**చౌడపూర్ జనవరి18, ప్రభాతవార్త :** రైతులు తమ యాసంగి పంటల వివరా లు వ్యవసాయ అధికారి ద్వారా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవ సాయ అధికారి గోపాల్ తెలిపారు. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో ఆన్‌లైన్ నమోదు చేసిన పంటల ప్రక్రియను ఆయా సర్వే నెంబరు ఆధారంగా పంటలను గోపాల్ పరిశీలించారు. స్కిల్ ఫార్మింగ్ చేస్తున్న గూడెం గోపాల్ మల్బరీ తోటని పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. వరి పంటలలో చీడపురు గులు తగలకుండా ముందు జాగ్రత్తగా పలు సూచనలు రైతులకు తెలిపారు.

## సెల్‌టవర్ నిర్మాణం ఆపివేయాలని కలెక్టర్‌కు వినతి

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్‌సీనగర్‌లో ప్రైవేటు పాఠశాల భవనంపై ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్ పనులను వెంటనే నిలిపివేయాలని కోరుతూ కాలనీకి చెందిన ఎన్.మల్లేశ్‌యాదవ్‌తో పాటు స్థానికులు గురువారం మేడ్చల్ జిల్లా అడిషనల్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కాలనీలోని కేంద్రాయ విద్యాలయ ఎదురుగా ఇంటినెంబర్ 13-సీ2-84 లో మాప్స్ ఎంజిల్స్ పేరుతో స్కూల్ నడుపుతున్నారని ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా సెల్‌టవర్ నిర్మాణం చేస్తున్నారని తెలిపారు. విచారణ జరిపి టవర్ పనులను ఆపివేయాలని మల్లేశ్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు.

## యాడారంలో ప్రమాదకరంగా రోడ్డుకు ఏర్పాటు చేసిన స్పీడ్ బ్రేకర్స్

**గ్రామపంచాయతీ అనుమతిపై హైడ్రామా..?**

**మేడ్చల్ పంచాయతీ అధికారికి ఉపసర్పంచు ఫిర్యాదు**

**శామీర్‌పేట, జనవరి 18, ప్రభాతవార్త** యాడారం గ్రామంలో రోడ్డుకు అతి ప్రమాదకరంగ స్పీడ్ బ్రేకర్స్ నిర్మాణం చేశారని దీని వల్ల వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందికరంగ మారిందని యాడారం గ్రామ ఉపసర్పంచు టి.సాయిబాబుగౌడ్ పేర్కొన్నారు. ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారికి ఆయన ఫిర్యాదు చేశారు. శామీర్‌పేట మండలంలోని యాడారం గ్రామ పరిధిలో ఉన్న లిమాగ్రైన్ ఇండియా ప్రైవేట్ ఇండియా వారు ఆ కంపెనీ వద్ద రోడ్డుకు స్పీడ్ బ్రేకర్స్ పెద్దగా వేశారని దీంతో వాహనదారులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వాటిని తొలగించాలని గ్రామ సర్పంచును, కంపెనీ వారిని కోరటం జరిగిందన్నారు. దీంతో ఆ కంపెనీ వారు స్పందించి గ్రామపంచాయతీ వారు అనుమతి ఇచ్చారని పేర్కొనటంతో ఆ గ్రామ ఉపసర్పంచు, పలువురు వార్డుసభ్యులు పలువురు వెళ్లి సర్పంచును, పంచాయతీ కార్యదర్శిని అడగగా అనుమతి ఇవ్వలేదని అన్నారని, ఆ తరువాత ఆ కంపెనీ వారు అనుమతి ఇచ్చినట్లుగ సర్పంచు సంతకం చేసినట్లుగ పత్రం ఉందని అంటే దీనిపై సర్పంచు స్పందించి తన కుమారున్ని సంతకం పెట్టమని చెప్పానని సర్పంచు చెబుతున్నారని అన్నారు. ఈ విషయంపై సర్పంచు వై.సుజాత సంతకం కుమారుడు వై.శ్రీధర్‌రెడ్డి ఎలా చేస్తారని, తానే చెప్పానని అనటం ఎంత వరకు సబబు అని ఉపసర్పంచు అన్నారు. గ్రామపంచాయతీలో చర్చించకుండ ఎలా అనుమతి ఇస్తారని, దీంతో ఈ విషయంపై జిల్లా పంచాయతీ అధికారికి (డిపిఓ) ఫిర్యాదు చేసినట్లు గ్రామ ఉపసర్పంచు టి.సాయిబాబుగౌడ్ రాతపూర్వకంగ పేర్కొన్నారు. సర్పంచు సంతకం ఫోర్జరీ చేశారని ఈ విషయంపై విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లుగ ఉందని ఉపసర్పంచు టి.సాయి బాబుగౌడ్ డిపిఓకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## చేపల వేటకు వెళ్ళి వ్యక్తి గల్లంతు

**పెద్దేముల్, జనవరి 18, ప్రభాతవార్త:** చేపల వేటకు వెళ్ళి ఓ వ్యక్తి గల్లంతైన సంఘటన పెద్దేముల్ మండలం మంబాపూర్‌లో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..మంబాపూర్ గ్రామానికి చెందిన గోకరి రాములు మరో ఇద్దరి వ్యక్తులతో కలిసి స్థానిక ఆసిరెడ్డి చెరువులో చేపల వేట కోసం చెరువులోకి దిగారు. చెరువులోకి దిగిన ముగ్గురిలో గోకర్ రాములు గల్లంతైనట్లు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు ఇట్టి విషయాన్ని పెద్దేముల్ పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఫైర్ సిబ్బందితో కలిసి రంగంలోకి దిగారు. గల్లంతైన గోకర్ రాములు కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. సాయంత్రమైన ఎటువంటి ఆచూకీ లభించలేదు.



ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న టీడీపీ నాయకులు

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులు

**షాద్‌నగర్, జనవరి 18, (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, తెలుగు వారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని పురస్కరించుకొని షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలిలో, చటాన్‌పల్లి బీవీరావు నగర్‌లో నందమూరి చిత్రపటానికి, విగ్రహానికి టీడీపీ నాయకులు, కమ్మ సేవా సమితి సభ్యులు ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ... నందమూరి తారక రామారావు చేసిన సేవలు చిరస్మరణీయమని వారు కొనియాడారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాప అధ్యకునిగా, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఆయన తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు నేటి ప్రజల మనస్సులో నిలిచిపోయాయ అన్నారు. పటేల్ పట్వారీ వ్యవస్థను రద్దు చేసి ప్రజా పాలన తీసుకువచ్చారని అన్నారు. ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత నడవాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి, టీడీపీ నాయకులు కావలి నర్సింహులు, అంజయ్యగౌడ్, వేముల ఆంజనేయులు, బక్కని శ్రీను, రాజు, రుక్మద్దీన్, కొండన్నగూడ శ్రీను, కమ్మ సేవా సమితి నాయకులు పాతూరి వెంకట్‌రావు, బందారుపల్లి నాగేశ్వర్‌రావు, గుదే వసంత రావు, పినపాక ప్రభాకర్, జొన్నలు గడ్డ శ్రీను, మలినేని శ్రీను, పాతూరి సత్యనారాయణ, నువ్వుల నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

**ఆమనగల్లు పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో..**



ఆమనగల్లులో అభిమానులతో కలిసి ఎన్టీఆర్‌కు నివాళులు అర్పిస్తున్న యాదిలాల్

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** తెలుగుదేశంపార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత నేత నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను టీడీపీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తాలో ఎన్టీఆర్ చిత్రపటం ఏర్పాటు చేసుకుని నివాళులు అర్పించారు. టీడీపీ కల్వకుర్తి కన్వీనర్ అండేకర్ యాదిలాల్ ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి. సీనియర్ నాయకులు కండెసత్యం, కండెభాస్కర్‌తోపాటు పలువురు పార్టీ నాయకులు, అభిమానులు హాజరైనారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకుపాలు, పండ్లు పంపిణి చేశారు. కండెభాస్కర్, చలిచీమల పెంటయ్య, బావండ్ల శంకర్, తోట నరేష్, కొరివి వెంకటయ్య ఉన్నారు.

## సమాజ సేవలు పేదలకు వరం : ఎమ్మెల్యే

**ఆమనగల్లు, జనవరి18, ప్రభాతవార్త:** సమాజ శ్రేయస్సు కోసం ప్రతి ఒక్కరూ సేవాగుణాన్ని అలవ ర్చుకోవాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. అర్భాలు సద్వినియోగం చేసుకుం టేనే సేవా కార్యక్రమాలకు సార్ధకత ఏర్పడుతుందని ఆయన సూచించారు. కల్వకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి జన్మదినం వేడు కలను పార్టీ శ్రేణులు, అభిమాన సంఘాల ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, టీపీసీసీ సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, ఎంపీపీ అనితవిజయ్, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

## సర్పంచ్ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 18, ప్రభాత వార్త:** ప్రభుత్వ భూమిలో ఇండ్లు లేకున్నా ఇల్లు ఉన్నట్టుగా ఇంటి నెంబర్లు కేటాయించి అక్రమార్జనకు పాల్పడుతున్న కాచవాని సింగారం సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని వైస్ ఎంపీపీ కర్రె జంగమ్మ గురువారం డీపీవోకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం గ్రామంలోని ప్రభుత్వ భూమి సర్వేనెంబరు 66లో గల ఖాళీ స్థలానికి ఇంటి నెంబర్లు కేటాయించినట్లు సర్పంచ్ కొంతం వెంకట్‌రెడ్డిపై వైస్ ఎంపీపీ జంగమ్మ ఫిర్యాదు చేశారు. గ్రామ సర్పంచ్, కార్యదర్శి కలిసి ప్రభుత్వభూమిలోని ఖాళీ స్థలానికి ఇంటినెంబర్లు కేటాయిస్తున్నారు. పేదల నుండి అందినకాడికి దండుకుంటూ ప్రభుత్వ స్థలాన్ని అన్యాక్రాంతం చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. సర్పంచ్, కార్యదర్శి కుమ్మకై ప్రభుత్వ భూమిని అన్యాక్రాంతం చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుని ప్రభుత్వ స్థలాన్ని రక్షించాలని కోరుతూ జిల్లా పంచాయతీ అధికారికి ఫిర్యాదు చేసినట్లు వైస్‌ఎంపీపీ తెలిపారు.

## గ్రామాలల్లో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ : ఎమ్మెల్యే

**బషీరాబాద్ జనవరి18,ప్రభాతవార్త :** బషీరాబాద్ మండల పరిధిలోని ఇస్మాయిల్ ,జలాల్ పూర్,నీళ్లపల్లి,బోజ్యా నాయక్ తండా, హంక్యా నాయక్ తండా,బాబా నాయక్ తాండ,మార్పల్లి ,పర్వత్‌పల్లి, నవల్గా,గొట్టిగా కుర్దు,గొట్టిగా కలాన్,బదలాపూర్,బదలాపూర్ తండా, కుప్పన్కోట్, కశీంపూర్ గ్రామాలలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పర్యటించి కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అంతకు ముందు శ్రీ ఏకాంబరీ రామలింగేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలాల్ నర్సింహులు గౌడ్,జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,సొసైటి వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్,సీనియర్ నాయకులు వెంకటేష్ మహారాజ్ పాల్గొన్నారు.

## ఐదో తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షపై తల్లిదండ్రులకు అవగాహన

**యాచారం జనవరి18,ప్రభాతవార్త :** యాచారం మండల కేంద్రంగా కొనసాగుతున్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల ఉపాధ్యాయుల బృందం యాచారం మండలంలోని అన్ని గ్రామాల ప్రాథమిక పాఠశాలలను సందర్శించి తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో నడుస్తున్న సాంఘీక సంక్షేమ గురుకుల,గిరిజన సంక్షేమ గురుకుల,మహాత్మా జ్యోతిబా పూలే బిసి సంక్షేమ, జనరల్ గురుకులాలల 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్ష విటిజిసిఈటి-2024 గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ కూకుట్ల యాదయ్య మాట్లాడుతూ... ఉపాధ్యాయ బృందం నగ్రామాలలో కరపత్రాలను పంచడం జరిగిందని కొందరు తల్లిదండ్రులు ముందుకు వచ్చి ఉపాధ్యాయుల సమక్షంలోనే ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్నారని జనవరి 20తో ఈ పరీక్ష ఆప్లై చేసుకునే గడువు ముగుస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తల్లీదండ్రులకు ప్రిన్సిపాల్ సూచించారు.



పాఠశాలలో విద్యార్థులతో ఉపాధ్యాయులు



ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు పూల బొకే ఇచ్చి అభినందిస్తున్న మాజీ సర్పంచ్ నీలమ్మ

## ఎమ్మెల్యేను సన్మానించిన మాజీ సర్పంచ్

**నందిగామ, జనవరి 18 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ మాజీ ఎంపిటిసి సభ్యురాలు వంగిపురం నీలమ్మ షాద్‌నగర్ ఎమ్మెల్యేగా గెలుపొందిన వీర్లపల్లి శంకర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె వీర్లపల్లి శంకర్‌ను శాలువా వేసి పూలబొకే అందజేసి సన్మానించారు. చిరుప్రాయం నుంచే ఎన్నో ఆటుపోట్లను కష్టాలను ఎదుర్కొని అంచ లంచెలుగా ఎదిగిన వీర్లపల్లి శంకర్ భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు పొందాలని ఆమె ఆకాంక్షించారు. ఎమ్మెల్యేను అభినందించిన వారిలో ప్రముఖ న్యాయవాది మాదుగుల రవికుమార్ శర్మ, జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ, నందిగామ మాజీ సింగిల్ విండో చైర్మన్ రేగొండ రవీందర్‌రెడ్డిలు ఉన్నారు.

## గ్రామాభివృద్ధి కోసం ప్రణాళికలు.. వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలు

**ఎంసిపల్లి సర్పంచు జామ్ రవి**



మూడుచింతలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జిపిడిపి సమావేశంలో పాల్గొన్న సర్పంచు జామ్ రవి, ఎంపిటిసి పి.నాగరాజు, ఉపసర్పంచు,వార్డుసభ్యులు,కార్యదర్శి, గ్రామస్థులు

**శామీర్‌పేట, జనవరి 18, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి గ్రామ అభివృద్ధి కోసం వార్షిక బడ్జెట్ కోసం ప్రణాళికలు రూపొందించటం జరిగిందని మూడుచింతలపల్లి గ్రామ సర్పంచు జామ్ రవి పేర్కొన్నారు. గురువారం మూడుచింతపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ సర్పంచు జామ్ రవి అధ్యక్షతన జిపిడిపి సమావేశం జరిగింది. గ్రామపంచాయతీ ఆవరణలో జిపిడిపి సమావేశంను నిర్వహించి 2024-2025సంవత్సరానికి వార్షిక బడ్జెట్ ఏర్పాటు చేసి గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులు, పలు అభివృద్ధి పనుల కోసం బడ్జెట్‌ను రూపకల్పన ప్రణాళికలు సిద్ధం చేసుకోవటం జరిగిందని గ్రామ సర్పంచు జామ్ రవి వివరించారు.గ్రామంలో అభివృద్ధి కోసం ముందుగా మౌళిక సదుపాయాలు, ప్రజా సౌకర్యాలు కల్పించటానికి ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని సర్పంచు జామ్ రవి వివరించారు. గ్రామాభివృద్ధికి సహకరిస్తున్న ప్రజాప్రతినిధులకు, అధికారులకు, గ్రామ ప్రజలకు సర్పంచు జామ్ రవి దన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో ఉపసర్పంచు వెంకటరమణారెడ్డి, ఎంపిటిసి పి.నాగరాజు,పంచాయతీ కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి,పలువురు వార్డుసభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటా శ్రీరాముని అక్షింతల పంపిణీ



శామీర్‌పేటలో శ్రీరాముని అక్షింతలు ఇంటింటా పంపిణీ చేస్తున్న శ్రీరాముని భక్తుల,నిర్వాహకుల దృశ్యం

**శామీర్‌పేట, జనవరి 18,ప్రభాతవార్త**

అయోధ్యలోని శ్రీరామమందిరంలో ఈ నెల 22వ తేదీన శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం జరుగుతున్నందున దేశవ్యాప్తంగ ఇంటింటా శ్రీరాముని అక్షింతల పంపిణీలో భాగంగ శామీర్‌పేటలోనూ ఇంటింటా అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని భక్తులు, నిర్వాహకులు నిర్వహించారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ తరువాత ఇంటింటా అక్షింతల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం శామీర్‌పేటలోని వివిధ కాలనీల్లో శ్రీరాముని అక్షింతలను ఇంటింటా పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. అయితే శామీర్‌పేటలో ఇళ్ల వద్దకు శ్రీరాముని అక్షింతలు చేరుకుంటు ఉండటంతో మహిళలు ఇళ్ల వద్ద హారతి ఇచ్చి అక్షింతలు తీసుకోవటం జరిగింది. ఈ నెల 22వ తేదీన శ్రీరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగ ఇళ్లలో పూజలు చేయాలని అక్షింతలు వేసుకుని ఆశీర్వచనాలు పొందాలని భక్తులు నిర్వాహకులు సూచించారు. ప్రతి గ్రామంలోనూ శ్రీరాముని అక్షింతలు ప్రతి గడప,గడపకు చేరుతున్నాయి. గ్రామాల్లో భక్తి పారవశ్యం కొనసాగుతుంది. శ్రీరామాలయాల్లో, శ్రీహనుమాన్ ఆలయాల్లోనూ శ్రీరాముని పూజలు నిర్వాహకులు, భక్తులు నిర్వహిస్తున్నారు.

## పంచాయతీ పన్నులను 100 శాతం రికవరి చేయాలి

**డిఎల్‌పిఓ శంకర్ నాయక్**

**పెద్దేముల్, జనవరి 18, ప్రభాతవార్త:** జనవరి 26 వరకు 100 శాతము పంచాయతీ పన్నులను రికవరి చేసే విధంగా చూడాలని డిఎల్‌పిఓ శంకర్ నాయక్ అన్నారు. గురువారం పెద్దేముల్ మండలం కొండాపూర్‌లో వసూలు చేస్తున్న పంచాయతీ పన్నులను డిఎల్‌పిఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అనుమతులు లేనిదే ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదని సూచించారు. పంచాయతీ అనుమతులు పొందిన తరువాతనే నిర్మాణపు పనులను చేపట్టాలని అన్నారు. గ్రామ ప్రజలు సహకరిస్తేనే గ్రామాభివృద్ధి సాధ్యమని, అందుకు ప్రతి ఒక్కరు ఇంటి పన్నులు చెల్లించె విధంగా పంచాయతీ కార్యదర్శులు చర్యలు చేపట్టాలని అన్నారు. హక్కులు కోరే వారు బాధ్యతలను స్వీకరించాలని అన్నారు. ఇంటి పన్నులను సకాలంలో చెల్లించి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. పన్నుల చెల్లింపులో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ తదితరులు పాల్గొన్నారు.



పన్ను రశీదును అందజేస్తున్న డిఎల్‌పిఓ,కార్యదర్శి



ఎన్నికల అంగాహన సదస్సులో మాట్లాడుతున్న కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్

## ఓటరుగా నమోదుకు చివరి తేదీ ఈ నెల 22

**కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్**

**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** ఓటరుగా అర్హులైనవారంతా ఈనెల 22 వ తేదీ నాటికి ఓటరుగా నమోదు చేసుకోవచ్చని కందుకూరు ఆర్డీఓ సూరజ్‌కుమార్ తెలిపారు. గురువారం కందుకూరు డివిజన్ కార్యాలయంలో ఎన్నికలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు మహేశ్వరం నియోజనవర్గంలో జనవరి అరునాటికి 5.55.141 మంది ఓటర్లు నమోదై ఉన్నారన్నారు. ఇందులో 10 వేల మంది మరణించిన ఓటర్లు ఉన్నారన్నారు. ఇందులో 5 వేల మంది ఓటటర్లను తొలగించడం జరిగిం దన్నారు. నియోజకవర్గం పరిదిలో ఒక్క పేరుమీద 3 నుండి 4 వరకు అదనపు ఓటర్లుగా నమోదైన ఓట్ల సంఖ్య 13.500 ఓట్లు ఉన్నాయన్నారు. వాటిని తొలగించడం జరుగుతుందన్నారు. నిబందనల ప్రకారం ఒక్క వ్యకిత ఒక్క ఓటు మాత్రమే కల్గిఉండాలన్నారు. అదనంగా ఓటరుగా నోదుచేసుకుంటే చట్ట రీత్యా నేరమని సూచించారు. క్రొత్తగా ఓటరుగా నమోదుకావాలని దరకాస్తు చేసుకునే వారు ఫారం నెంబర్ 6 ను వినియోగించాలని ఓటును తొలగించాలనుకునే వారు ఫారం నెంబర్ 7 ను ఉపయోగించాలన్నారు. ఓటరుగా నమోదుకావాలనుకునే వారు తమ పరిదిలోని బూత్‌లెవల్ అఫీసర్ (బిఎల్) ను వద్ద నమోదుచేయించుకోవాలని లేదీ అన్‌లైన్‌లోను దరకాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అర్హులైన వారంతా ఈనెల 22 వ తేదీనాటికి దరకాస్తు ఫారాలను సమర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచంలో భారత్‌ను అగ్రగామిగా నిలపాలన్నదే ప్రధాని ఆశయం



కొత్తగూడలో వికసిత్ భారత్ యాత్ర కార్యక్రమాన్ని ప్రారంభించిన సర్పంచ్ మల్లారెడ్డి

**కందుకూరు, జనవరి 18, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోది నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు గ్రామ స్థాయిలో ప్రజలందరికి అంది ప్రపంచంలో భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ముందు వరుసలోనిలవాలనే సంకల్పమే వికసిత్‌భారత్ యాత్ర ముఖ్య ఉద్దేశ్యమని కొత్తగూడ సర్పంచ్ సాద మల్లారెడ్డి పేర్కొన్నారు. గురువారం కంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్‌భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమం గురువారం క్రొతగూడ గ్రామంలో జరింది ఈ సందర్బంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వివిద అబివృద్ధి సంక్షేమ పథకాలతో రూపొందించిన కాలమాన ప్రతి (క్యాలండర్) అవిష్కరించారు. ఈనంతరం సర్పంచ్ మాల్లారెడ్డి మాట్టాడుతు ప్రపంచానికి దిక్సూచిగా భారతదేశాన్ని నిలపాలనేది ప్రధాని నరేంద్రమోది అశయమన్నారు. పూర్వకాలంలో భారతదేశం అగ్రగానిమిగా ఉండేదని చరిత్రలు చెపుతున్నాయని మల్లీ అరోజులు రావాలని ప్రతి భారతీయుడు కోరుకోవాలని ప్రధాని నరేంద్రమోదికి అండగా నిలవాలని కోరారు. నోడల్ అధికారి మహేష్, రవీందర్, రాజు, వార్డు సభ్యులు హన్మంత్‌రెడ్డి, అజీజ్‌ఖాన్, పంచాయతీ కార్యదర్శి శివశంకర్, గ్రామ పెద్దలు లోకేశ్వర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఎన్‌టీఆర్ వర్ధంతి..నేతల నివాళి



ఘట్‌కేసర్‌లో ఎన్‌టిఆర్‌కు నివాళులు అరి ్పస్తున్న టిడిపి నాయకులు

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** తెలుగుజాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిన మహానీయుడు ఎన్‌టి.రామారావు అని మండల టిడిపి అధ్యక్షులు వేముల సంజీవగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్‌లో గురువారం మాజీ ముఖ్యమంత్రి-తెలుగుదేశపార్టీ వ్యస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 28వ వర్ధంతిని నిర్వహించారు. అంబేద్కర్‌చౌరస్తాలోని టిడిపి జెండాదిమ్మె వద్ద మండల పార్టీ అధ్యక్షులు సంజీవగౌడ్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సంజీవగౌడ్ మాట్లాడుతూ బడుగు, బలహీనవర్గాల్లో రాజకీయ చైతన్యం తీసుకొని వచ్చిన రామారావు తెలుగుజాతి అభివృద్ధికి అందించిన సేవలు చిరస్మరణీయని కొనియాడారు.అన ంతరం బైపాస్-ఓఆర్ఆర్ చౌరస్తాలో ఎన్‌టిఆర్ చిప్రటానికి పూలమాళ వేసి నివాళులు అర్పించారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షులు సామల జగన్మోహన్‌రెడ్డి, కొత్త బిక్షపతిగుప్త, శిష్టా సూర్యనారాయణరావు, సురేందర్‌రెడ్డి, టి.మహేశ్, జి.చంద్రయ్య, వేణుగోపాలరావు, మద్ది రాముగౌడ్, సత్తయ్య, మహ్మద్ మహమూబ్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## నందమూరి తారక రామారావు సేవలు చిరస్మరణీయం



ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టిడిపి నాయకులు

**చేవెళ్ల,జనవరి 18 ప్రభాతవార్త :** స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ సేవలు చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కార్యవర్గ కార్యదర్శి కాసుల సుభాన్‌గౌడ్ అన్నారు. గురువారం స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...తెలుగు జాతి కీర్తిని చాటి చెప్పిన మహానీయుడు తారక రామారావు అని అన్నారు. ఆయన ఉమ్మడి రాష్ట్రంలో చేసిన సేవలు మరువలేనివన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్‌కు సన్మానం

**మేడ్చల్, జనవరి 18. ప్రభాతవార్త :** జాతీయ స్థాయిలో స్వచ్ఛత అవార్డు సాధించినందుకు గాను గుండ్లపోచంపల్లి మున్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్‌రెడ్డిని మున్సిపాలిటిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అద్యాపక బృందం సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్చం అందజేసి, శాలువాతో సత్కరించి అభినందించారు. అదే విదంగా మున్సిపల్ కమిషనర్ రాములు కూడ సన్మానించారు. స్వచ్ఛతకు చేసిన కృషి అభినందనీయమనికొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు జైపాల్‌రెడ్డి, బాల్‌రాజ్, హేమంత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రంగాచారీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




గుండ్లపోచంపల్లిలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డిని సన్మానించిన పాఠశాల అధ్యాపకులు

## ఎమ్మెల్సీగా బల్మూర్ వెంకట్ ఎంపికపై హర్షం



**ధారూర్, జనవరి 18 ప్రభాతవార్త** ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్ ఎస్‌యుఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూర్ వెంకట్‌ను అధిష్టానం ఎంపిక చేయడం ఎంతో సంతోషమని మండల ఎన్‌ఎస్‌యూఐ అధ్యక్షుడు అవి నాష్‌రెడ్డి తెలిపారు. విద్యార్థి నాయకుడిగా గత పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో ఎన్నో సమస్యలపై పోరాడి జైలుపాలు కూడా కావడం జరిగిందన్నారు. ముఖ్యంగా పేపర్ లీకేజ్ నిరుద్యోగ సమస్య హాస్టల్లో విద్యా ర్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పోరాటం చేసిన బల్మూ ర్ వెంకట్‌ను అధిష్టానం గుర్తించి ఎమ్మెల్సీగా నియామకం చేయడం హర్షదాయకమణి పేర్కొన్నారు. పనిచేసిన ప్రతి సామాన్య కార్యకర్తలకు కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి పదవులు ఇస్తుందనడానికి ఇదే నిదర్శనం అని అన్నారు.

## ఘనంగా తిరుపతిలో హరినామ సంకీర్తన



తిరుమల తిరుపతి దేవస్థానంలో భజన చేస్తున్న ధారూర్ మండల భక్తులు

**ధారూర్, జనవరి 18 ప్రభాతవార్త** తిరుమలతిరుపతి దేవస్థానం శ్రీవారి సన్నిధిలో ధరూర్ మండలం భక్త బృంధం భజన కీర్తనలు ఆలపించారు. తిరుమల తిరుపతి దేవస్థానం ఆహ్వానం మేరకు అఖండ హరి నామ సంకీర్తన కార్యక్రమంలో భాగంగా కుక్కిం, చేవెళ్ల పరిగి భక్తులు సైతం పాల్గొని హరినామ సంకీర్తనలు పాలుపంచుకున్నారు. శ్రీ వెంకటేశ్వర స్వామి శివనామ శ్రీరాముని భక్తికీర్తనలు ఆలపించి అక్కడున్న భక్తులను భక్తిపారవశ్యంలో ముంచేశారు. ఈ భక్త బృందానికి తిరుమల తిరుపతి దేవస్థానం వారు ఉచిత వసతి ప్రసాదం స్వామివారి దర్శన భాగ్యం కల్పించారు. శ్రీవారి సన్నిధిలో పాటలు పాడు అవకాశం రావడం సంతోకరమని భక్తులు పేర్కొన్నారు. కుమారస్వామి, సుధాకర్, అనంతయ్య, కిష్టయ్య,పెంటయ్య, ఆంజనేయులు, నారాయణ, సంగయ, వెంకటయ్య, రవి, వెంకటయ్య, నందు, శ్రీనివాస్ మాస్టర్, బాల్‌రాజ్, వెంకటేష్, ఆత్మలింగం, యాదయ్య, బీరప్ప, శ్యామయ్య, శ్రీశైలం పాల్గొన్నారు.

## ఫిషరీస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా వెంకటేష్ ముదిరాజ్



వెంకటేష్ ముదిరాజ్‌కి నియామక పత్రాన్ని అందజేస్తున్న వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్

**శంకర్‌పల్లి, జనవరి 18 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఫిషరీస్ సొసైటీ రంగారెడ్డి జిల్లా కన్వీనర్‌గా మన్నే వెంకటేష్ ముదిరాజ్ నియమితులయ్యారు. శంకర్‌పల్లి మండలం మోకిలా గ్రామానికి చెందిన వెంకటేష్ ముదిరాజ్ జిల్లా కన్వీనర్‌గా నియమించడంతో ఆ గ్రామంలో హర్షం వ్యక్తం చేస్తున్నారు. వ్యవస్థాపక అధ్యక్షుడు పిట్టల రవీందర్ చేతుల మీదుగా మన్నే వెంకటేష్ ముదిరాజ్‌కు నియామక పత్రాన్ని గురువారం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రభుత్వం తనపై నమ్మకంతో అప్పగించిన ఈ బాధ్యతలను తూచా తప్పకుండా నిర్వహిస్తానని అన్నారు. మత్స్యకార సామాజిక వర్గానికి తన వంతు సేవ చేస్తానని, ప్రభుత్వానికి మత్స్యకారులకు మధ్య వారధిగా పని చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా కన్వీనర్ కోర్వి రాము ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**బంట్వారం, జనవరి 18 (ప్రభాతవార్త) :** శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి ఎంపీడీవో సుశీల్‌కుమార్ షిండే గురువారం ఒక ప్రకటలలో తెలియజేశారు. ఉదయం 11 గంటలకు స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో సమావేశం కొనసాగుతుందని చెప్పారు. ఈ సమావేశానికి అధికారులు పూర్తీ సమాచారంతో సకాలంలో హాజరు కావాలని తెలియజేశారు. ఈ సమావేశానికి ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిదులు తప్పక హాజరు కావాలని ఆయన కోరారు.

## బొట్టు సూరి 117వ సారి రక్తదానం



ఘట్‌కేసర్ సిహెచ్‌సీలో రక్తదానం చేస్తున్న సూర్యనారాయణరావు

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** సామాజిక సేవకుడు-టిడిపి నాయకులు శిష్టా సూర్యనారాయణరావు 117వ సారి రక్తదానం చేశారు. ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన రక్తదాన శిభిరంలో ఆయన పాల్గొని మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారవు 28వ వర్ధంతి సందర్భంగా 117వ సారి రక్తదానం చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎన్ఎఫ్ సీనగర్‌కు చెందిన సూరి గతంలో 116 సార్లు వివిధ సందర్భాల్లో రక్తాన్ని ఇచ్చి రక్తదాన కర్ణుడుగా పేరు తెచ్చుకున్నారు. ఈసందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ (డీసీహెచ్ఎస్) వి.కోట్యానాయక్ చేతుల మీదుగా సూరికి ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## బాలాజీనగర్‌లో యువకుడు అదృశ్యం

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఇంటి నుంచి వెళ్లిన ఓవ్యక్తి అదృశ్యమైన సంఘటన ఘ ట్‌కేసర్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌కు చెందిన మచ్చ వెంకటేశం కుమా రుడు మచ్చ ఉమేశ్ (26) ఈనెల 17న రాత్రి 9 గంటలకు ఎవరికి చెప్ప కుండా ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు అంతటా వెతికినా అతని ఆచూకి లభించకపోవడంతో అతని తల్లి మచ్చ రమాదేవి గురువారం ఉదయం ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. తప్పిపోయిన ఉమేశ్ మేరు న్ రంగు టీషర్ట్, నలుపురంగు నిక్కర్ ధరించి ఉన్నాడని, 6 అడుగుల ఎత్తు ఉంటాడని తెలిపారు. ఈమే రకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఈ నెల 20 నుంచి మారెపలిల్లో క్రికెట్ టోర్నమెంటు

**పెద్దేముల్, జనవరి 18, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలంలోని మారెపల్లిలో ఈ నెల 20 నుంచి క్రికెట్ టోర్నమెంటును ప్రారంభిస్తున్నట్లు ఆర్గనైజర్లు సమద్, యా ది ఒక ప్రకటనలో తెలిపారు. సి,చంద్రశేఖర్‌రెడ్డి సహకారంతో నిర్వహించే క్రికెట్ టోర్నమెంటుకు రూ. 1000 ఎంట్రి ఫీజు నిర్ణయించినట్లు తెలిపారు. విన్నర్ బహుమతి రూ.20 వేలు, రన్నర్ బహుమతి రూ.10 వేలు నిర్ణయించినట్లు తెలిపారు. ఈ నెల 19న సాయంత్రం డ్రా నిర్వహిం చనున్నట్లు ఆర్గనైజర్లు సమద్, యాది తెలిపారు. ఆసక్తి గల వారు తమ టీమ్ పేర్లను నమోదు చేసుకోవాలని వారు కోరారు.


బాధిత కుటుంబానికి చెక్కును అందజేస్తున్న అధికారులు

## కండక్టర్ కుటుంబానికి రూ.40లక్షల ఆర్థిక సహాయం

**తాండూరు, జనవరి 18, ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తాండూరు ఆర్టీసి డిపో కండక్టర్ లక్ష్మణ్ కుటుంబానికి టిఎస్ఆర్టీసి సంస్థ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహాకారంతో రూ.40లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. గురువారం హైదరాబాద్‌లోని బస్ భవన్‌లో ఆర్టీసి ఎండీ వీసీ సజ్జనార్ చేతుల మీదుగా రూ.40లక్షల విలువైన చెక్కును లక్ష్మణ్ కుటుంబసభ్యులకు అందజేశారు. తాండూరు డిపోకు చెందిన లక్ష్మణ్ గత ఏడాది జూన్ 22న హైదరాబాద్ శివారులోని హాకీంపేటలో జరిగిన ఆర్టీసి జోనల్ స్టాఫ్ శిక్షణ కార్యక్రమానికి వెళ్లారు. శిక్షణ కార్యక్రమానికి వెళ్తున్న క్రమంలో ఓ ద్విచక్ర వాహనం ఢీకొని లక్ష్మణ్ మృతి చెందారు. ఆపద సమయంలో యూబీఐ సూపర్ శాలరీ సేవింగ్ అకౌంట్ ఖాతా ద్వార ఉచిత ప్రమాద బీమా సౌకర్యం ఉడటంతో బాధిత కుటుంబానికి అండగా నిలిచింది. ఉద్యోగి వేతనం ప్రకారం యూబీఐ రూ.40లక్షల ప్రమాద బీమాను ఆర్టీసి ఎండీ వీసీ సజ్జనార్, యూబీఐ బ్యాంకు అధికారులతో కలిసి ప్రమాదంలో మృతి చెందిన కండక్టర్ లక్ష్మణ్ భార్య జ్యోతి, కుమారుడు అనిల్‌కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులు ఆర్టీసి అధికారులకు, బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఈడీ ఎస్.కృష్ణకాంత్, ఫైనాన్స్ అడ్వయిజర్ విజయపుష్ప, సీపీఎం ఉమాదేవి, యూబిఐ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ వెంకటేశ్వర్లు, తాండూరు బ్రాంచ్ మేనేజర్ అరుణ్‌కుమార్, రంగారెడ్డి డిప్యూటీ ఆర్ఎం రాజు, తాండూరు డిపో మేనేజర్ సమత తదితరులు ఉన్నారు.

### కార్మికులు పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా చేయాలి


కార్మికులకుతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ పావనియాదవ్

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** పట్టణంలో పరిశుభ్రత పనులు సక్రమంగా చేయాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ సూచించారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కార్యాలయ ఆవరణలో గురువారం కమీషనర్ ఎండి.సాబేర్‌అలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డితో కలిసి పారిశుద్ధ్య సూపర్‌వైజర్లు, సిబ్బంది, కార్మికులతో మాట్లాడారు. ప్రతివార్డులో సంబంధిత జవాన్ పర్యవేక్షిస్తూ ఎక్కడ కూడా చెత్త లేకుండా చూడాలని సూచించారు. పారిశుద్ధ్య పనుల్లో ఉత్తమ కార్మికులను ఎంపిక చేసి ప్రతి సంవత్సరం బహుమతులను అందజేయడం జరుగుతుందన్నారు. కార్మికుల దినచర్యలు మారుస్తూ ప్రతి రోజు ఉదయం, సాయంత్రం పూట పారిశుద్ధ్య పనులు చేయిస్తూ మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉండేలా శ్రద్ధ వహించాలన్నారు. కౌన్సిలర్ బండారి అంజనేయులుగౌడ్, పారిశుద్ధ్య ఇంచార్జ్‌లు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

### ఏడుగురు బాలకార్మికులకు పని నుంచి విముక్తి

**దుకాణయాజమానులపై కేసులు నమోదు: సీఐ**

**ఘట్‌కేసర్, జనవరి 18, ప్రభాతవార్త:** ఆపరేషన్ ముస్కాన్‌లో భాగంగా ఏడుగురు బాలకార్మికులకు అధికారులు విముక్తి కల్పించారు. ఘట్‌కేసర్‌లోని పలు దుకాణాల్లో చట్టవ్యతిరేకంగా పిల్లల చేత పనులు చేయిస్తున్న యాజమానులపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎం.మహేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ పట్టణంలో ఆపరేషన్ ముస్కాన్‌టీం, ఘట్‌కేసర్ పోలీసులు సంయుక్తంగా స్పెషల్ ఆపరేషన్ నిర్వహించి దుకాణాల్లో తనిఖీలు చేశారు. పలు దుకాణాల్లో ఏడుగురు బాలలను పని పెట్టుకొని వివిధ రకాల పనులు చేయిస్తున్నట్లు గుర్తించారు. పిల్లలను పనిలో పెట్టుకున్న దుకాణయాజమానులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. చైల్డ్‌లైన్, సిడబ్ల్యుసీ ఆధ్వర్యంలో బాలకార్మికులను షల్టర్‌హోంలో చేర్పించినట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. చదువుకునే వయస్సులో పిల్లల చేత పనులు చేయించడం చట్టరీత్యా నేరమని దుకాణాల్లో, కంపెనీల్లో, నిర్మాణ పనుల్లో పిల్లలను వినియోగించేవారిపై బాల కార్మిక నిర్మూలన చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ స్పష్టం చేశారు.

### ఉరేసుకుని మహిళ ఆత్మహత్య

**ములుగు, జనవరి 18 (ప్రభాతవార్త):**

ఉరేసుకుని ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన ములుగు మండలం అచ్చాయిపల్లి గ్రామంలో చోటుచేసుకుంది. ములుగు పోలీసులు కథనం ప్రకారం... అచ్చాయిపల్లి గ్రామానికి చెందిన నకిర్తి శ్యామల(40) ఈనెల 17వ తేదీ బుధవారం ఉదయం 7 గంటలకు ఇంటి నుండి వెళ్లి పోయింది. ఈ విషయంపై మృతురాలి భర్త వెంకటేష్ ములుగు పోలీసు లను ఆశ్రయించగా మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఇదిలా ఉండగా మండల పరిధిలోని నాగిరెడ్డిపల్లి గ్రామ శివారులోగల తునికిఖాల్సా గ్రామానికి వెళ్లే బీటీ రోడ్డు పక్కన ఉన్న చెట్టుకు శ్యామల ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నది. ఇది గుర్తించిన గ్రామస్తులు మృతురాలి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న ములుగు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. శ్యామల మృతి పట్ల ఆమె భర్త వెంకటేష్, కుటుంబసభ్యులపై అనుమానం ఉందని శ్యామల తల్లిదండ్రులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ములుగు పోలీసులు తెలిపారు.

### 230 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం పట్టివేత

**సంగారెడ్డి టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:** తెల్లవారు జాము 3గంటల ప్రాంతంలో అక్రమంగా తరలుతున్న రేషన్ బియ్యంను టాస్క్‌ఫోర్స్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం... గురువారం తెల్లవారు జామున మామిడిపల్లి చౌరస్తా వద్ద వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో హైద్రాబాద్ నుంచి జహీరాబాద్ వైపు వెళుతున్న లారీ (కెఎ 39 5563)ని తనిఖీ చేయడం లారీలో 230 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యం తరలిస్తున్నట్లు గుర్తించారు. కర్ణాటకలోని భేమల్‌ఖేడ్‌మండలం మార్కండ గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ సయనయద్ ఆబేద్ షా (34)ను అదుపులోకి తీసుకుని విచారించగా కర్ణాటకలోని బసవకళ్యాణ్‌కు చెందిన లారీ యజమాని జర్నప్ప ఆదేశాల మేరకు బియ్యంను తరలిస్తున్నట్లు ఒప్పుకున్నారన్నారు. లారీని, బియ్యంను, డ్రైవర్‌ను సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణాకు తరలించినట్లు పేర్కొన్నారు.

### నిబంధనలకు విరుద్ధంగా స్టాంప్ పేపర్ల అమ్మకాలు

**హుస్నాబాద్, జనవరి 18, ప్రభాతవార్త :** హుస్నాబాద్‌లో స్టాంప్ వెండర్లు నిబంధనలకు విరుద్ధంగా స్టాంపు పేపర్లు అమ్ముతున్నారని అఖిలపక్ష నాయకులు అన్నారు. గురువారం ఈ విషయంపై సబ్ రిజి స్ట్రార్‌కు బిఎస్పి, ఆల్ ఇండియా ఫార్వడ్ బ్లాక్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం మాట్లాడుతూ హుస్నాబాద్‌లో సుమారు 10 మంది వరకు స్టాంప్ వెండర్లు ఉన్నారని,ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుని విక్రయించే స్టాంప్ పేపర్లకు రూ 20 నుండి 50రూపాయల వరకు అధికంగా వసూళ్లు చేస్తున్నారని మండిపడ్డారు.ఈ విషయంపై గతంలో సైతం వారు ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోలేదని,ఇప్పటికైన స్పందించి సమగ్ర విచారణజరిపి వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మత సామరస్యానికి ప్రతీక జహంగీర్ పీర్ దర్గా

**జహంగీర్ పీర్ దర్గాలో ఉర్సు ఉత్సహాలు ప్రారంభించిన ఎమ్మెల్యే**

**జహంగీర్ పీర్ బాబాలకు గంధం సమర్పించిన వీర్లపల్లి శంకర్, వంశీచంద్‌రెడ్డి**


జహంగీర్ బాబాలకు గంధం తీసుకెళ్తున్న ఎమ్మెల్యే, ఏఐసీసీ సెక్రటరీ

**కొత్తూర్, జనవరి 18, ప్రభాతవార్త :** రాష్ట్రంలో కులమతాలకతీతంగా జహంగీర్ పీర్ దర్గా అత్యంత ప్రసిద్ధి చెందింది. కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామ పరిధిలో జహంగీర్ పీర్ దర్గా ఎంతో ప్రసిద్ధి చెందింది. బాబాలకు ప్రతి సంవత్సరం మకర సంక్రాంతి పండుగ అనం తరం 3రోజుల పాటు దర్గాలో ఉర్సు ఉత్సాహాలు ఘనంగా నిర్వహింటారు.


గంధం చెల్లించి ప్రార్థనలు చేస్తున్న ప్రజాప్రతినిధులు

ఈసంవత్సరం దర్గా ఉర్సు ఉత్సవాలు గురువారం వాక్ఫ్‌బోర్డు ఆధ్వ ర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ వేడుకలకు స్థానిక ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్, ఏఐసీసీ సెక్రటరీ వంశీచం ద్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రతా ప్‌రెడ్డి, కొత్తూర్ మండల ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి, వక్ఫ్‌బోర్డు అసిస్టెంట్ సెక్రటరీ అమీర్ హైమద్ పాల్గొని జహంగీర్ పీర్ బాబాలకు గంధం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ.... కొత్తూర్ మండలంలోని ఇన్ముల్‌నర్వ గ్రామ పరిధిలో కులమతాలకతీతంగా ప్రసిద్ధ చెందిన హజరత్ జహంగీర్ పీర్ దర్గా బాబా లకు ఇతర ప్రాంతాల నుండి ఇక్కడికి మొక్కుబడులు చెల్లించేందుకు అన్ని వర్గాల కులమతాలకతీంగా వేల సంఖ్యలో ప్రజలు పాల్గొని మొక్కుబడులు చెల్లించు కుంటారని తెలిపారు. ఇక్కడికి ప్రముఖ రాజకీయ నాయకులు, సినిమా యాక్టర్లు ఇలా ఎందరో వీఐపీలు వచ్చి మొక్కులు చెల్లించుకుం టార న్నారు. ఇక్కడ దర్గా ప్రత్యేకత సుమారు 700సంవ త్సరాల క్రితం బాగ్దాద్ నుండి జహంగీర్ బాబా, బురానోద్దిన్ బాబా అనే సోదరులు చిన్న వయసులోనే దేశ సంచారం చేస్తూ ఇక్కడికి వచ్చి కొంతకాలం తర్వాత వారు ఇక్కడ జీవ సమాధి అయ్యారని వారి ఇద్దరి సమాధులే జహంగీర్ పీర్ దర్గాలో వాడుకలోకి వచ్చాయని ఇక్కడి చరిత్రలో ఉందన్నారు.

ఈ దర్గా ప్రాంతం పూర్వం అడవిలా ఉండేదని, రాత్రివేళల్లో దర్గా దరిదాపుల్లో ఎవరు సంచరించేవారు కాదని చెబు తారు. దర్గాలో రాత్రివేళల్లో పులులు సంచరించేవని, తెల్లవారు జామున తమ తోకలతో దర్గాను శుభ్రపరిచి వెళ్లవని ఇక్కడి చరిత్రలో ఉందని వివ రించారు. జేపీ దర్గా ఉర్సు ఉత్సవాలకు రాష్ట్రంలోని ముస్లీంలే కాకుం డా అన్ని మతాలకు చెందిన వారు, విదేశాలలో ఉండే వారు సైతం ఇక్కడ చేరుకుని మొక్కులు చెల్లించు కుంటారన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఉమ్మడి మం డలాల ఎంపీపీ శివశంకర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ కొత్తూర్ మండల అధ్యక్షుడు జి.హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచ్ జె.సుదర్శన్‌గౌడ్, వీరమోని దేవేందర్‌ముదిరాజ్, నందిగామ మండల అధ్యక్షుడు నరసింహ, నందిగామ ఎంపీటీసీ చంద్రపాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ, కుమార్‌గౌడ్, రాములుగౌడ్, సీనియర్ నాయకులు ఉన్నారు.

## పాడి రైతులకు అండగా హెరిటేజ్ సంస్థ

**చౌడపూర్ జనవరి18,ప్రభాతవార్త :** మండల పరిధిలోని వీరాపూర్ గ్రామంలో పాడి రైతులు ,ఆవులపై అవగాహన సదస్సును హెరిటేజ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హెరిటేజ్ రీజినల్ హెడ్ సర్వోత్తమ్ రెడ్డి మాటాడుతూ...పాడిరైతుల సంక్షేమమే హెరిటేజ్ లక్ష్యమని,హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ అందిస్తున్న రైతు రుణాలను పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని ,పాడి సంపదను పెంపొందించుకోవడానికి పలు సూచనలను రైతులకు వివరించారు.పోషక విలువలతో కూడిన పశుశుల దానాను వినియోగించుకొని నాణ్యమైన పాల ఉత్పత్తిని పొందవచ్చని,హెరిటేజ్ ఉత్పత్తి చేస్తున్న పశువుల దానాలు తాము సూచించిన మోతాదులో వాడినట్లయితే మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు.తమ సంస్థ ద్వారా ప్రతి పాడి రైతులకు రెండు లక్షల ఉచిత ప్రమాద బీమా కల్పిస్తున్నామని ,ప్రమాదవశాత్తు గాయపడిన పాడిరైతు చంద్రకాంత్‌రెడ్డికి రూ.50వేల చెక్కును అందించారు.హెరిటేజ్ ద్వారా పాడి రైతులకు పశువుల దాణా,క్యాల్షియం,మినరల్ మిక్షర్,నట్టల నివారణ మందులనను సబ్సిడీ రూపంలో అందిస్తున్నామని తెలిపారు.హెరిటేజ్ వెట్ ప్లస్ మొబైల్ యాప్ ద్వారా పశువుల ఆరోగ్యంపై సూచనలు అందిస్తామని ,గేదెలకు కూడా ఇన్సూరెన్స్ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నవాబుపేట్ ప్లాంట్ మేనేజర్ రాజేందర్ రెడ్డి,పర్యవేక్షణ అధికారి వజ్రలింగం,వెటర్నరీ అసిస్టెంట్ రమేష్,పాల సేకరణ ప్రతినిధులు శ్రీనివాస్ రెడ్డి,చంద్రకాంత్ రెడ్డి,ఆనంద్ రెడ్డి,పాడి రైతులు పాల్గొన్నారు.

### బెంచీలు ఏర్పాటు చేసిన యువకులు


బస్టాండ్ ఆవరణలో బెంచీలు ఏర్పాటు చేసిన యువకులు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 18,(ప్రభాతవార్త):** గ్రామంలో నిర్వహించిన క్రికెట్ పోటీలలో విజయం సాధించిన రౌడికిల్లర్ టీమ్ యువకులు బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల అవసరాల నిమ్మిత్తం బెంచీలు ఏర్పాటు చేశారు. బస్టాండ్ ఆవరణలో ప్రయాణికుల కోసం బెంచీలు ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, సలీమ్, శర్మ, అశోక్, నవీన్, భాస్కర్, అసిఫ్, ప్రసాద్, సత్యం, నరేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

### రంగనాయకసాగర్‌లోకి నీటి పంపింగ్

**సిద్దిపేట రైతాంగానికి యాసంగి నీటి విడుదల**

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**

యాసంగి పంటకు నీళ్లు లేక ఆందోళనలోఉన్న రైతులకు వెంటనే నీళ్లు విడుదల చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు ఇటీవల నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. తిరిగి మళ్లీ మంత్రికి ఫోన్‌చేసి రైతుల ఇబ్బందులను వివరించిన విషయం తెలి సిందే!. దీంతో స్పందించిన నీటిపారులశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సంబంధితశాఖ అధికారులతో మాట్లాడి రంగనాయకసాగర్‌లోకి నీటిని విడుదల చేయాలని ఆదేశించారు. ఈ మేరకు గురువారం అంతగిరి రిజ ర్వాయర్ నుంచి రంగనాయసాగర్‌లోకి నీటిని పంపింగ్ చేశారు. 3 రోజులపాటు రంగనాయకసాగర్‌లోకి నీటిని పంపింగ్ చేస్తారు. యాసంగి పంటకు త్వరలో కాలువల ద్వారా నీళ్లు అందనున్నాయి.

## రెండు పార్టీల నాయకుల మధ్య ఘర్షణ

**పలువురికి గాయాలు**

**పోలీసు స్టేషన్‌లో లాఠీచార్జ్‌కి దారి తీసిన ఉద్రిక్త పరిస్థితి**

**ఇరు పార్టీల నాయకుల ఫిర్యాదుతో పలువురిపై కేసు నమోదు**

**సిద్దిపేట రూరల్, జనవరి 18, ప్రభాతవార్త :**

ఎదురెదురుగా వస్తున్న వాహనాల దారి విషయంలో రెండు పార్టీల నాయ కులు దిగిన గొడవ చివరికి పోలీసు స్టేషన్ అవరణలో లాఠీ చార్జికి దారి తీసిన సంఘటన బుధవారం రాత్రి జిల్లా కేంద్రంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌లో చోటు చేసుకుంది. ముస్తాబాద్ రోడ్డులోని సీతారామ్ కాలనీవాసులు అందించిన వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా కేంద్రంలోని ప్రతిపక్ష, అధికార పార్టీకి చెందిన ఇద్దరు నాయకుల వాహనాలు దారిలో ఎదురెదుగా రావడంతో దారి విషయం లో ఇద్దరి మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిపారు. ఇరు పార్టీల నాయకుల మధ్య జరిగిన ఘర్షణ కాస్త ఉద్రిక్త పరిస్థితులకు దారితీసినట్లు తెలిపారు. ఒకరిపై ఒకరు దాడి చేసుకోవడంతో పలువురికి గాయాలైనట్లు తెలిపారు. ఇరు పార్టీల నాయకులు వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు చేరుకొని ఫిర్యాదు చేస్తున్న క్రమంలో మళ్లీ ఘర్షణ జరిగింది. దీంతో ఓ పార్టీ నాయకుని వర్గం పెద్దయెత్తున్న పోలీసు స్టేషన్ అవరణలోకి వచ్చి మరో నాయకుని వర్గంతో వాగ్వాదానికి దిగడంతో గొడవ మరింత ముదిరి ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసింది. ఈ విషయం తెలుసుకున్న ఏసీపీ కేతినేని సురేందర్‌రెడ్డి వెంటనే వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కు చేరుకొని ఇరు పార్టీల వర్గాలపై లాఠీలు ఝూళిపించారు. దీంతో గొడవ సద్దుమణిగింది. ఈ మేరకు గురువారం ఇరువురు ఒకరిపై ఒకరు ఫిర్యాదు చేయడంతో వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు. అలాగే పోలీసు స్టేషన్ అవరణలో ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసిన మరో 15 మందిపై కేసు నమోదు చేసినట్లు వన్‌టౌన్ ఎస్ఐ నర్సింగరావు తెలిపారు.

### ప్రభుత్వ అదేశాల మేరకు రంగనాయకసాగర్‌లోకి నీటి పంపింగ్

**జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం అనంతగిరి రిజర్వాయర్ నుంచి రంగనాయకసాగర్‌లోకి నీటిని పంపింగ్ చేయడం ప్రారంభమైం దని జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ తెలిపారు. మూడు రోజుల పాటు మొత్తం 1 టిఎంసి నీటిని పంపింగ్ చేయడం జరుగుతుందన్నారు. రంగనాయకసాగర్‌లోకి పంపింగ్ చేసిన నీటిని తర్వలోనే రైతుల సౌకర్యార్థం యాసంగి పంట కాలానికి పంట నష్టపోకుండా పంటలు పండించుకోవడానికి రంగనాయకసాగర్ కాల్వల ద్వారా పంట పొలాలకు సాగునీరు అందించడం జరుగుతుందన్నారు.

## మోడల్ ఆసుపత్రిగా జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రి

**రూ.2.13 కోట్లతో ఆసుపత్రి అభివృద్ధికి ప్రతిపాదనలు**

**రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్**

**జోగిపేట, జనవరి 18, ప్రభాతవార్త:** జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని మోడల్ ఆసుపత్రిగా తీర్చిదిద్దేందుకు అవసరమైన చర్యలు తీసుకునేలా ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు పలు సూచనలు చేయటం జరిగిందని రాష్ట్ర వైద్య విధానపరిషత్ కమిషనర్ అజయ్‌కుమార్ తెలిపారు. గురు వారం ఆయన జోగిపేట ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రి దామోదర్ రాజ నర్సింహ ఆదేశాలమేరకు ఆసుపత్రిలో అవసరాలను గుర్తించి, వాటిని అభివృద్ధి చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. ముఖ్యంగా ఆసుపత్రికి ప్రహరీగోడ, మార్చురీ కొత్తభవనం, సిసి రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచటం తదితర పనుల నిమిత్తం రూ.2.13 కోట్లకు ప్రతిపాదనలు రూపొందించామని తెలిపారు. మంత్రి నియోజవ కర్గంకు సంబంధించిన ఆసుపత్రిలో ఎలాంటి ఇబ్బందులు ఉండకూడదే ఉద్దేశంతో, మంత్రి ఆదేశాలమేరకు తనిఖీ చేయటం జరిగిందన్నారు. ఇక్కడకు వచ్చేవారికి వైద్య సేవలు అందటంలో ఏలాంటి ఇబ్బందులు ఉండకూడదనే తగిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. డాక్టర్ల కొరత ప్రస్తుతం లేదని, ఈ ఆసుపత్రిని మోడల్‌గా తీర్చిదిద్దనున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఆయన వెంబడి డిసిహెచ్ఎస్ సంగారెడ్డి, ఆసుపత్రి సూపరిండెంట్ రమేష్ తదితరులు ఉన్నారు.

### నేటి నుంచి ఐఐటి హైదరాబాద్‌లో ఇన్వెంటివ్ ఫెస్ట్

**సంగారెడ్డి మున్సిపాలిటి జనవరి 18 : ప్రభాతవార్త:**

సంగారెడ్డి సమీపంలోని ఐఐటి హైదరాబాద్‌లో నేటి(శుక్రవారం) నుండి 20వ తేదీ వరకు రెండు రోజులపాటు రెండో దఫా ఇన్వెంటివ్ 2024 ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దేశంలోని ఐఐటి, ఎన్ఐటి, ఐఐఎస్‌సి, ఐఐఐటి, ఎన్ఐఆర్ఎఫ్ సంస్థలు, దేశం లోని వివిధ విశ్వవిద్యాలయాల విద్యార్థులు రూపొందించిన 240 కొత్త ఇన్నోవేషన్‌లలో ఎంపిక చేసిన 120 ఇన్నోవేషన్‌లు ప్రదర్శించబడ్తాయని తెలిపారు. ప్రదర్శనలను తిలకించేందుకు దాదాపు 2500 మంది పారిశ్రామికవేత్తలు సందర్శిస్తారని తెలిపారు. మొదటి ఇన్వెంటివ్ ఢిల్లీలో జరగగా, రెండోదఫా ఇక్కడ జరగనుందని వారు తెలిపారు. మొదటి రోజు జరిగే కార్యక్రమానికి కేంద్ర విద్య, నైపుణ్యాభివృద్ధి మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారని నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు.

## మున్సిపల్ చైర్‌పర్సన్‌పై అవిశ్వాస నోటీసు

**సదాశివపేట, జనవరి 18, ప్రభాతవార్త:** సదాశివపేట మున్సిపల్ చైర్మన్ పిల్లోడి జయమ్మపై అవిశ్వాసం పెట్టాలని డిమాండ్ చేస్తూ గురువారం 24 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నోటీసులు అందచేశారు. మున్సిపల్‌లో 26 మంది కౌన్సలర్లు ఉండగా ఏకంగా 24 మంది చైర్మన్‌పై అవిశ్వాసం ప్రకటించిన వారిలో నాశ్రీన్, రజియాబేగం, వడ్ల మహేశ్వరి వీరేశం, సాతాని లలితా శ్రీశైలం, నల్ల శివలక్ష్మి సత్యనారాయణ గౌడ్, ఒడెల రాజేశ్వరి మాణిక్‌రావు, పీచరగాడి రుణుక శివ, షహజాద బేగం, ఆకుల శివకుమార్, రేష్మ మోబిన్, నైనావత్ శ్రీనివాస్, కంది ఇంద్రమోహన్ గౌడ్, ముంతాజ్ బేగం, కొవ్వూరి లక్ష్మీ ప్రసన్న శంకర్‌గౌడ్, అపర్ణ పాటిల్, కో-ఆప్షన్ సభ్యులు కోడూరు అంజయ్య, సయ్యద్ అబ్దుల్ కలాంలు ఉన్నారు.

### సీపీకి పూల మొక్కను అందించిన టిఎన్జీవో ప్రతినిధులు

**సిద్దిపేట అర్బన్, జనవరి 18, ప్రభాతవార్త :** ఇటీవల నూతనంగా సిద్దిపేట సీపీగా బాధ్యతలు స్వీకరించిన డా॥అనురాధను టిఎన్జీవోస్ ప్రతినిధులు గురువారం సీపీ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందించారు. ఉద్యోగులకు ఏవైనా సమస్యలు ఉంటే శాఖపరంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చూస్తానని సీపీ డా॥అనురాధ తెలిపారు. ఉద్యోగులు మంచిగా పని చేసి జిల్లాను అదర్శంగా నిలుపాలని సూచించారు. కార్యక్రమంలో టిఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్, కార్యదర్శి కొమాండ్ల విక్రమ్‌రెడ్డి, సహ అధ్యక్షులు నిమ్మ సురేందర్‌రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, పోతుల సత్యనారాయణ, కలెక్టరేట్ టిఎన్జీవోస్ యూనిట్ అధ్యక్షులు నరేష్, కార్యదర్శి నగేష్, సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు శశిధర్, రాంమోహన్, సుమన్, సాయి, శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మల్లన్నసాగర్ నుంచి నీటిని విడుదల చేయాలి

**మంత్రి కొండా సురేఖకు విన్నవించిన చెరుకు శ్రీనివాస్‌రెడ్డి**

**తొగుట, జనవరి 18, ప్రభాతవార్త :** దేవదాయ, ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖను వరంగల్‌లో గురువారం దుబ్బాక నియో జకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, సిద్దిపేట నియోజకవర్గం ఇంచార్జి పూజల హరికృష్ణ కలిశారు. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మల్లన్నసాగర్ నుంచి నీటిని విడుదల చేయాలని మంత్రి కొండా సురేఖకు విన్నవించారు.

### ఆటో డ్రైవర్లు తప్పని సరిగా యూనిఫాంలను ధరించాలి

**చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు**

**చేవెళ్ల, జనవరి 18 ప్రభాతవార్త :** ఆటో డ్రైవర్లు తప్పని సరిగా యూనిఫాంలను ధరించాలని చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు అన్నారు. చేవెళ్ల మండల కేంద్రంలో ఆటో డ్రైవర్లతో ట్రాఫిక్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆటోలో ప్రయాణిస్తున్నప్పుడు ప్రయాణికులను డ్రైవర్ పక్క సీట్లలో కూర్చోనీయకూడదన్నారు. ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా ఇన్సూరెన్స్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ డ్రైవింగ్ లైసెన్స్,ఆర్సీ కలిగి ఉండాలన్నారు. ఆటో డ్రైవర్లు యూనిపాంలను ధరించాలని తెలిపారు. వాహనదారులు అత్యవసరంగా ఉదయం పూట ప్రయాణం చేయాల్సి వస్తే మంచు పడుతున్నప్పుడు అతివేగంగా వెళ్లకూడదని వివరించారు. వాహనాలను ఎట్టి పరిస్థితుల్లోనూ రోడ్డుపై పార్కు చేయరాదన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.


ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పిస్తున్న చేవెళ్ల ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ సైదులు


సమావేశంలో మాట్లాడుతున్న బుద్దుల జంగయ్య

### అభినందన సభను విజయవంతం చేయండి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 18,(ప్రభాతవార్త):** ఈ నెల 20వ తేదీన షాద్‌నగర్ పట్టణంలో వి కన్వేన్షన్ హాల్‌లో నిర్వహిస్తున్న అభినందన సభను విజయవంతం చేయాలని సిపిఐ జిలాన్ల కార్యవర్గ సభ్యుడు బుద్దుల జంగయ్య అన్నారు. గురువారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లాల్‌పహాడ్‌లో ఏర్పాటు చేసిన విలెకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం అసెంబ్లి స్థానం సిపిఐ పార్టీ నుంచి గెలుపొందిన కూనంనేని సాంబశివ రావు, షాద్‌నగర్ అసెంబ్లి స్థానం నుంచి గెలుపొందిన వీర్లపల్లి శంకర్‌లను సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సన్మానించి అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ఆయన పెర్కొన్నారు. ఈ అబభినందన సభకు నియోజకర్గంలోని సిపిఐ కార్యకర్తలతో అయా పార్టీల నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ విలెకరుల సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి వెంకటేష్, బాలరాజు తదితరులు ఉన్నారు.

## హరితహారం లక్ష్యాలను పూర్తి చేయాలి

**మెదక్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా**

**మెదక్ అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త:**

తెలంగాణకు హరితహారం కింద నిర్దేశించిన లక్ష్యా లను పూర్తిస్థాయిలో సాధించేందుకు అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ రాజర్షిషా సూచించారు. గురువారం కలెక్టరేట్ కార్యా లయంలోని సమావేశ మందిరంలో హరితహారం కార్యక్రమంపై జిల్లా అటవీశాఖ అధికారులతో సమీ క్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025, 2026 వార్షిక సంవత్సరాల్లో వివిధ శాఖల ద్వారా మొక్కలు నాటుటకు లక్ష్యాలను నిర్దేశిస్తూ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని కోరారు. అధికారులు లక్ష్యం సాధించాలనే తపనతో కాకుండా మనస్సు పెట్టి నాటిని ప్రతి మొక్క పాడవకుండా జీవించేలా చూడాలని, ఔషధ మొక్కలు, నీడనిచ్చే మొక్కలు, పూల మొక్కలు, రహదారుల వెంట పెద్ద మొక్కలు నాటాలని అన్నారు. 2024 లో 27 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, కాగా 20 25 సంవత్సరంలో 25 లక్షల మొక్కలు నాటుటానికి కార్యాచరణ రూపొందించామని, అదేవిధంగా 2026 నాటికి 25లక్షల మొక్కలు నాటేందుకు ఇప్పటినుంచే ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. క్షేత్రస్థాయి లో నీటిపారుదల క్రింద బండ్ ప్లాంటేషన్, అటవీ శాఖ పరిధిలో బ్లాక ప్లాంటేషన్, కోతులు బయట సంచరించకుండా అటవీ లోపల పండ్ల మొక్కలు నాటాలన్నారు. ఎన్ఆర్‌జీఎస్ కింద రైతులు పండ్ల మొక్కులు నాటేలా ప్రోత్సహించాలని, ఆయిల్ ఫార్మ్ ప్రోత్సహించాలన్నారు. గ్రామ పంచాయతీలలో అంతర్గత, బహిర్గత రహదారుల వెంట, మున్సిపల్ ప్రాంతాలలో మీడియన్‌లో పెద్ద మొక్కలతో పాటు అందమైన పూలమొక్కలు నాటాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలలో కిచెన్‌గార్డెన్లతోపాటు మునగ చెట్లు నాటాలన్నారు. చెట్లు కొట్టినా, తొలగించినా వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రమేష్, జెడ్పీ సీఈవో శైలేష్, డీఆర్‌డీవో శ్రీనివాస్, జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

### 20, 21న ప్రత్యేక ఓటరు నమోదు శిబిరం...

**మెదక్ అర్బన్, జనవరి 18 ప్రభాతవార్త:**

ఈ నెల 20, 21వ తేదీలు ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాలను ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాజర్షి షా తెలిపారు.గురువారం కలెక్టరేట్‌లో ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వ హించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజర్షిషా మాట్లా డుతూ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాల గురించి గ్రామాలలో చాటింపు వేసి ప్రచారం చేయాలన్నారు. ప్రతేక ఓటరు నమోదు శిబిరం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుంద న్నారు. పోలింగ్ కేంద్రాలలో బీఎల్‌వోలు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. 1 జనవరి, 2024 నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, సరైన గుర్తింపు కార్డు తీసు కొని పోలింగ్ కేంద్రాలకు వెళ్లిన మోదు చేసుకోవా లన్నారు. ఓటరుగా నమోదు చేసుకున్నవారు చిరు నామా మార్పు, ఫోటో మార్పులు చేర్పులు చేసు కోవచ్చని, మరణించిన వారి వివరాలు రికార్డ్ చేయాలన్నారు. ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంలో ఫామ్-6, 7, 8లు అందుబాటులో ఉన్నాయన్నారు. పోలింగ్ కేంద్రాలకు వెళ్లలేని వారు దగ్గరలోని ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల్లో కూడా నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటరుగా నమోదు కావడానికి ఇదే చివరి అవకాశమని, ప్రజలు ఈ ప్రత్యేక ఓటరు నమోదు శిబిరాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. స్పెషల్ సమ్మరీ రవివిజన్ 2024 ను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రమేష్, డీఆర్‌డీవో శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి సాయిబాబా, జిల్లా అటవీ అధికారి రవిప్రసాద్, ఎంపీడీవోలు, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### జవహర్ నవోదయ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష జిల్లాలోని 12 కేం ద్రాల వద్ద 144 సెక్షన్ అమలుచేస్తున్నట్లు సీపీ డా॥అనురాధ గురువారం తెలిపారు. ఈనెల 20న నిర్వహించే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. పరీక్ష జరిగే సమయంలో పరీక్ష కేంద్రాల నుంచి 500 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వొద్దన్నారు. పరీక్షా కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్ సెంటర్లను మూసివేయాలన్నారు. పరీక్ష సమయంలో పోలీసు అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుం దన్నారు. అలాగే బందోబస్తు ఏర్పాటుచేయాలని పోలీసు అధికారులను అదేశించినట్లు తెలిపారు. విద్యా ర్థులు పరీక్ష సమయానికి గంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు. ఎటు వంటి మానసిక అందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్ష రాయాలన్నారు. దుబ్బాక, మిరుదొడ్డి, ప్రజ్ఞాపూర్, గజ్వేల్, హుస్నాబాద్, చేర్యాల పట్టణాలలో మొత్తం 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

### న్యాయవాదుల క్రీడలకు న్యాయమూర్తి శ్రీకారం

**సంగారెడ్డి టౌన్, జనవరి 18, ప్రభాతవార్త:** భాతర గణతంత్ర్య దినో త్సవం సందర్భంగా సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వ హిస్తున్న క్రీడా పోటీలను జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ప్రభాకర్ రావు మాట్లాడుతూ ఆరోగ్యానికి తొలి మెట్టు క్రీడలు అన్నారు.

క్రీడా మైదానాలతో పరిచయం ఉన్న వారికి (క్రీడలు ఆడే వారికి) ఆసుపత్రు లకు ఆమడ దూరంలో ఉంటారని గుర్తుచేశారు. ప్రతి ఒక్కరు క్రీడలకు, వ్యాయామానికి తొలి ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నా రు. కార్యక్రమంలో బార్ అసోసియేష్ అధ్యక్షులు ఎ.విష్ణు వర్ధన్‌రెడ్డి, న్యాయ వాదులు ఎన్.కృష్ణ, ఎ.బాలరాజు, మాణిక్‌రెడ్డి, బి.శ్రీనివాస్, అరుణ్ కుమార్, డి.రాంరెడ్డి, రమేష్‌రెడ్డి,కె.రాములు తదితరులు పాల్గొన్నారు.